విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 1, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

కమ్యూనిస్టుగా కామ్రేడ్ కె.సుబ్బన్న జీవితం ఆదర్శం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కార్మిక, కర్షక కష్ట జీవులకు అండగా జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన పీడిత జన పోరాటయోధుడు, అమరజీవి కామ్రేడ్ కె. సుబ్బన్న అని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కొనియాడారు. బుధవారం కామ్రేడ్ కె.సుబ్బన్న 17వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో సుబ్బన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ జీవితాంతం కార్మికుల, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టుగా, పీడిత జన పోరాట యోధులుగా చరిత్రలో

-2లో

సుపరిపాలన అందించడమే లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లోని తన చాంబర్ నందు జిల్లా కలెక్టర్‌గా అభిషేక్‌కిశోర్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొంత రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యమన్నారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ఎన్జీఓలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహజంచడం తన ప్రనాధాన్యతా పనులలో అత్యంత కీలకమని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో తన ఛాంబర్ నందు సమీక్షించి తగు సూచనలు చేశారు. బాధ్యతలు స్వీకరించే ముందు రాయచోటిలోని వీరభద్రస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుడి వద్ద ఆలయ అర్చకులతో వేదమంత్రాలతో ఆశీర్వాదం తీసుకున్నారు. నూతన జిల్లా కలెక్టర్‌కి కలెక్టరేట్ సిబ్బంది జిల్లా అధికారులు తదితరులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జగన్ ప్రభుత్వంలో

సంక్షేమ పథకాల పండుగ

ఆసరా నిధుల పంపిణీలో డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగనన్న ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల పండుగలే పండుగలు జరుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక శంకారపురంలోని స్కౌట్ హాల్ ఆవరణలో నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 4వ విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పేద, నిరుపేదలకు నవరత్నాలు కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం లోనే మహిళా ఆర్థిక స్వావలంబన సాధికారతకు పెద్ద పీఠ వేసి వైయస్సార్ ఆసరా పథకమని అన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత లో భాగంగా ప్రభుత్వం నవ రత్నాలు లో భాగంగా వైయస్సార్ ఆసరా పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే వైయస్సార్ ఆసరా అని అన్నారు. మనమహిళల జీవితాల్లో మరిన్ని మనకుటుంబంలో సుస్థిరమైన ఆదాయం రావాలని, మనకు కాంతులు తీసుకు రావాలని, మనంగా సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ఈ డబ్బును ఉపయోగించుకుని మనంఅర్థికంగా అభివృద్ధి చెందుతూ కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది. మనలను మనకాళ్ళ మీద నిలబడేటట్టుగా చేయుటకు, మనజీవనోపాధిని మెరుగు పర్చుకొనే విధంగా, మెదటి ఏడాది అమూల్, హిందూస్తాన్ యూని లివర్, ఐ.టి.సి., ప్రోక్టర్ అండ్ గ్యాంబల్, అలానా వంటి వ్యాపార దిగ్గజాలతో మరియు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. రెండవ ఏడాది మహేంద్ర ఖేతి అజియో రిలయన్స్, గ్రామీణ వికాసకేంద్రం, టేనేజర్, వంటి బహుళ జాతి సంస్థలతో ఒప్పందాలు చేసుకొని మనకువ్యాపార మార్గాలు చూపించి,ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో మనకుసుస్థిరమైనఅర్థిక అభివృద్ధికి ముఖ్య మంత్రి బాటలు వేశారని అన్నారు. అందించే సహాయాన్ని ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా తమ వ్యాపారానికి పెట్టుబడిగా వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, జయచంద్రా రెడ్డి, తోట కృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, కార్పొరేటర్ లు షేక్ మహమ్మద్ షఫీ, రామకృష్ణ రెడ్డి, నాగేంద్ర, మల్లికార్జున, బండి ప్రసాద్, సూర్యనారాయణ రావు, త్యాగరాజు, సుబ్బా రెడ్డి, కిరణ్, రామ లక్ష్మణ్ రెడ్డి, ఇతర నాయకులు అహమ్మద్, దాసరి శివ, సంపత్, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, నాయకురాళ్ళు టివి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, చైతన్య, మరియలు, నసీం సుల్తానా, సి ఎం ఎం హరిప్రసాద్, సి వోలు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో అసమ్మతి సెగ

- అట్లూరు వైసిపి కోటలో బీటలు..!
- ఖాతరు చెయ్యని అక్రనాయకత్వం
- సడలుతున్న పట్టు
- వైసీపీని వీడనున్న నాయకులు
- పెరుగుతున్న తెలుగుదేశం పార్టీ బలం

విశాలాంధ్ర-అట్లూరు : ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పార్టీలోని ప్రధాన అనుచరులు పార్టీ మారేందుకు అడుగులు వేస్తూ ఉండడంతో స్థానికంగా పట్టును కోల్పోయి అధికార పార్టీ ఒక ఇంత కలవరపాటుకు గురవుతుంది. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో స్థిరంగా ఓటు బ్యాంకు స్థాయి కలిగిన నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, మరో రైల్వే కాంట్రాక్టర్ అరవ.శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి.గారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వైసిపి నాయకులు పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు విశ్వనీయ సమా చారం. కొంతమంది వైసీపీ నాయకులు తీవ్ర అసమ్మతితో ఉన్నట్లు కొందరు పార్టీ నాయకులు అధికార పార్టీని వీడి టిడిపిలో చేరేం దుకు రంగం సిద్ధం చేసుకుం టున్న ట్లు వైయస్సార్సీపి పార్టీ లో వణుకు పుట్టించే విధంగా చేస్తున్నాయి. ఇప్పటికె కొండూ రు, కామసముద్రం ,చిన్న కామ సముద్రం, కోనరాజు పల్లి, వరదరాజు పల్లి తదితర గ్రామాలలోని వైయస్సార్సీపి నాయకులు అధికార పార్టీని వీడి టిడిపిలో చేరారు. ప్రస్తుతం వారి బాటలో మరికొందరు కమలకూరు, మన్యం వారి పల్లె, నారాయణరాజు పేట, కామసముద్రం, ముత్తుకూరు, అట్లూరు, కుంభగిరి. ఎస్. వెంకటాపురం. తదితర గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ వలసలతో ఉన్నారనేది బహిరంగ రహస్యం. లక్షలు వెచ్చించి ప్రజాప్రతినిధులు అయ్యామని ఆనందం తప్ప తమకు ఎలాంటి ఉపయోగం లేదని పవర్ అంతాఒకరి దగ్గరే ఉందని ఓటు వేసిన ప్రజలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తున్నామని అలాంటప్పుడు పార్టీలో ఉండలేమని పార్టీని వీడేందుకు ముమ్మరప్రయత్నాలు చేస్తున్న మరో లీడర్ ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉంటూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం సేవ చేశామని పార్టీ అధికారంలోకి వచ్చి ఆవగింజంత కూడా మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందలేదని వైఎస్ఆర్సిపి కి చెందిన గ్రామ ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్రమైన అసమ్మతితో పార్టీని మారేందుకు సిద్ధమైనట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ వారి తనయుడు రితీష్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఏ అవసరం ఉన్న సహాయ సహకారాలు అందజేస్తు కార్యకర్తలకు మనోధైర్యం కలిపిస్తూ ఎన్నికల సమయానికి టిడిపికి రెండింతలు బలం పెరుగుతనుందని తెలుగుదేశం పార్టీ విజయం నల్లేరు మీద నడికే అంటూ తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా విజయజ్యోతి అప్లికేషన్ దాఖలు

విశాలాంధ్ర-కాశినాయన : కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజక వర్గం అభ్యర్థిగా ఎన్.డి. విజయ జ్యోతి విజయవాడ పార్టీ ఆఫీసులో అప్లికేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎ సత్తార్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో అప్లికేషన్ ఇవ్వడం జరిగింది.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన మాబు ఉసేన్,ఉసేన్ వల్లి,మహమ్మద్ ఉసేన్, బషీర్ భాష, రఫీ, మస్తాన్, ఆసిఫ్ తదితర వారి అనుచర వర్గం సుమారు 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో మైదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది.వార్డు లో త్రాగునీరు సమస్య,సిమెంట్ రోడ్ సమస్య,డ్రైనేజీ ని తెదేపా ప్రభుత్వం ఇచ్చిన వెంటనే నెరవేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్ర, ధనపాల జగన్, బియన్. శ్రీనివాసులు, బియన్. శ్రీనివాసులు, కటారి కృష్ణ, బీబీ సుధా, ఏపీ రవీంద్ర,పాలమాబు, మారుతి, కుర్ర రాధ, సుబ్బారెడ్డి, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

వీర జవాన్ జ్ఞాపకార్థం అన్నదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జే.బి.వి. యస్. ది ట్రెజర్వర్ సేవ సమితి అధ్వర్యంలో సైనిక దళంలో వీరమ రణం పొందిన సురేంద్ర జ్ఞాపకార్థం సందర్భంగా ఆయన పుట్టినరోజు నాడు కడప స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు వారి స్నేహ బృందం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ఆర్మీ లో విరమరణం పొందిన ఆ జవాన్ ఆత్మ శాంతించాలని, ఈ అన్నదాన కార్యక్రమం తమ స్నేహితులు చేయడం ఆనందదాయకం అని అన్నారు. తన స్నేహితులైన గోపి, పావని, శ్రీకాంత్, ప్రిథ్వి, విజయ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన తన స్నేహితుని చూసి గర్విస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సోలమన్, లక్ష్మి కాంత్, సోహెబ్, మునివర్థన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైవీయూ అండ్ నెట్‌వర్కింగ్ సెల్ డైరెక్టర్‌గా ఆచార్య శివ ప్రతాప్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయ ఐటీ అండ్ నెట్‌వర్కింగ్ సెల్ డైరెక్టర్ గా ఎర్త్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆచార్యులు టి. శివ ప్రతాప్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ స్థానంలో పనిచేస్తున్న ఆచార్య ఎం.వి.శంకర్ పదవీకాలం పూర్తికావడంతో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య నూతన నియామకం చేపడుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివ ప్రతాప్ మాట్లాడుతూ ఐటీ నెట్వర్క్స్ సెల్ ను అభివృద్ధి చేస్తానని, సత్వర సమాచారం వెబ్సైట్లో అందుబాటులో ఉండేలా చూస్తాన్నారు. ఐటీ సెల్ సంచాలక విధుల నుంచి ఆచార్య ఎన్ వి శంకర్ రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైవియు ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, సి డి సి డిన్ ఆచార్య రఘు బాబు, ఐక్యు ఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, లీగల్ సెల్ కోఆర్డినేటర్ జయంత్ కశ్యప్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో పెట్టుకుంటే జగన్ ప్రభుత్వం పతనమే: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్లుగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని అంతే కాకుండా అప్రెంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రవిడ సురేష్ అన్నారు. బుధవారరం రా రా గ్రంథాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్పున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలే దన్నారు నాడు నేడు పేరు తో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చు అంతా వృధా కాదా వారు ప్రశ్నించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఐదేళ్ళగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 61 00 ఇవ్వంటం మెగా మోసం అన్నారు అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకువస్తున్నా రని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలన్నారు.ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్ లలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారు ఐదేళ్ల కాలంతోపాటు, డబ్బు, యువ శక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కుల్చుతారన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి దస్తగిరి సహాయ కార్యదర్శి దేవా రాహుల్, నగర కార్యదర్శి సి శివ నాగేంద్ర, ఉపాధ్యక్షులు నాగార్జున చైతన్య సహాయ కార్యదర్శి బి.సంజయ్, బలరామ్ లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చకపోతే ధర్నాకు సిద్ధం : పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : ఎండాకాలం మొదలు అవ్వక ముందే మైదుకూరు మున్సిపాలిటీలో నీటి కష్టాలు మొదలయ్యాయి. మున్సిపల్ చైర్మన్ సొంత వార్డులో మహిళలు నీటి కోసం బిందెలు పట్టుకుని పరిగెడుతు ఉండటం విస్మయా నికి గురి చేస్తోంది. చైర్మన్ వార్డు మహిళలు తాగు నీటి కష్టాలు తీర్చాలంటూ మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ను వేడుకు న్నారు.నీటి ఎద్దడికి ప్రధాన కారణం భూగర్భ జలాలు అడుగంటి పోవడమేనని, ఇటువంటి కష్టా లు ముందుగానే గ్రహించి మైదుకూరు మున్సిపాలిటీ త్రాగునీటి పరిష్కారం కోసం శాశ్వత జీవోను తీసుకొచ్చానని మహిళలకు తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో తన సొంత నిధులతో బోరు వేయించి నీటి కష్టాలు తీరుస్తానని సుధాకర్ యాదవ్ మహిళలకు హామీ ఇచ్చారు. అధికారులు రెండు మూడు రోజుల్లో మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎర్ర చెరువు కు నీటిని నింపకపోతే టీడిపి కౌన్సిలర్లు ,ప్రజలు ,శ్రేణులతో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని పుట్టా హెచ్చరించారు. ఒక పూట అన్నం లేకుండా జీవించొచ్చు కానీ నీరు లేకుండా ప్రజలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. అధికారులు త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి గాని రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు అధికారులు తలగ్గి పంట పొలాలకు ఎలా నీరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఎస్ ఆర్ టూ నుండి ఎర్ర చెరువుకు వెంటనే నీటిని నింపాలని కోరారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలి రాజకీయ నాయకుల కోసం కాదని పుట్టా సుధాకర్ యాదవ్ హితవు పలికారు. తాము చేసిన అభివృద్ధి తప్ప మైదుకూరు మున్సిపాలిటీలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కనిపించలేదని మహిళలకు వివరించారు. మున్సిపాలిటీ చైర్మన్ వార్డులోనే ఇలా ఉంటే మిగతావార్డుల పరిస్థితి ఎలా ఉంటుందో గమనించాలని ప్రజలను హెచ్చరించారు. మరో రెండు మూడు నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది అన్ని కష్టాలను తీరుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

..సుబ్బన్న జీవితం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి) చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆలంఖాన్ పల్లెలో పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా, ఎస్సీ కాలని నిర్మాణంలోనూ, దండు, యానాది కాలనీ స్థాపించడంలోనూ ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ లల్లో, మంగంపేట బైరటీస్ గనుల్లో, ఆర్టీసీలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నిర్మాణం చేయడంలో, గండికోట ప్రాజెక్టు సాధనకు ఆమరణ దీక్ష చేసిన వారిలో ఒకడిగా, రామనపల్లెలో దళితులకు అండగా కూలీ రేట్లు పెంచడంలో క్రియాశీలక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. సుబ్బన్న ఉద్యమ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఫాసిస్టు బిజెపి కేంద్ర ప్రభుత్వం, వారికి వంత పాడుతున్న వైసీపీ జగన్ ప్రభుత్వం అరాచక పాలనకు వ్యతిరేకంగా, వచ్చే ఎన్నికల్లో వారిని గద్దె దించేందుకు ప్రజా శ్రేణులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు రాజకీయాలలో కె సుబ్బన్న గారి కుటుంబం ఆదర్శ ప్రాయమన్నారు. నేటి యువతరం నాటి త్యాగధనుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ఆదర్శవంతమైన ప్రజా పోరాటాలు నిర్వహిం చాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్ర మణ్యం, వేణుగోపాల్, నగర సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్ల, యు.మద్దిలేటి, ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి ద్రవిడ సురేష్, సిపిఐ నాయకులు మనో హర్ రెడ్డి, సావంత్ సుధాకర్, వీఆర్ఏ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్మద్ది ఈశ్వరయ్య, ఆలంఖాన్ పల్లి సిపిఐ నాయకులు చెంచయ్య, నాగ రాజు, నరసింహులు, భరత్, మమత, నారాయణ మ్మ, అరుణ్, ఉదయ్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు పి.మల్లికార్జున, వి.భాగ్య లక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, పకీరప్ప, కొండయ్య, శివమారుతి రెడ్డి పాల్గొన్నారు.

48 మద్యం బాటిల్లు స్వాధీనం



విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న స్థావరాలపై మెరుపు దాడి చేసి 48మద్యం బాటిల్స్ స్వాధీనం పరుచు కున్నట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని దిగువపల్లి గ్రామంలో అక్రమ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని వ్యక్తి పై కేసు నమోదు చేసామన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా గుట్కా, గంజాయి, మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ పరిధిలోని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఇంగ్లీష్ మీడియం ఐదో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (ఎంపీసీ. బైపిసి) .2024 -25 సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన 2024 తేదీన జరుగుతుందని తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశానికి విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్నవారు అర్హులు అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నివసించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునిఅన్నారు. ఈ సంవత్సరం ప్రవేశాలకు ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకు ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో 25,012024 నుంచి 23.0 2. 2024 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9704550121 నెంబర్కు సంప్రదించాలన్నారు .ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం చక్రవాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రమణమ్మ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి హాజరై ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమన్నారు.అక్షరాలు అందరికీ అందాలని తపించి పాఠశాలను పవిత్రంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య వారధిగా పనిచేసిన రమణమ్మకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారులు పిల్లి నాగరాజు,శ్రీనువాసులు పలువురు అతిథులచే రామణమ్మను ఘనంగా సన్మానించారు.

2, 3 తేదీలలో శ్రీ దర్గా స్వామీజీ ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం: అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీలకంఠరావు పేట సమీపంలో వెలసిన శ్రీదర్బార్ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ ఆరాధన ఉత్సవాలు శుక్ర. శనివారంలలో నిర్వహిస్తు న్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమాల న్నీ బెంగళూరు వేద పండితులచే జరపబడు తుం దని వారు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై సమర్థ సద్గురు దర్గా స్వామీజీ .దర్గా మాతాజీ. వారి దివ్య సమాధు లను అనుగ్రహ ఆశీస్సులు పొంది కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

రాముడి పేరుతో బీజేపీ రాజకీయం

7-8 తేదీల్లో ఢిల్లీలో హోదా దీక్షలు: ముప్పాళ్ల

విశాలాంధ్ర-భీమవరం: ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ఈ నెల 7, 8, 9 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద హోదా సాధన సమితి అధ్వర్యంలో జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి సమావేశం బుధవారం జరిగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సీహెచ్ రంగారావు అధ్యక్షత వహించారు. ముప్పాళ్ల మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేసిన బీజేపీని గద్దె దించడానికి సమయం ఆసన్నమైందన్నారు. అలవికాని హామీలిచ్చి మోసం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన విరుచుకు పడ్డారు. రాముడిని అడ్డం పెట్టుకొని మూడోసారి గద్దె నెక్కడానికి బీజేపీ పన్నుతున్న కుట్రలను ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయోధ్య రాముడిని తాకట్టు పెట్టి ఓట్ల కుతంత్రం జరుపుతోందని మండిపడ్డారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే రాముడి అక్షింతలను దేశమంతటా పంచిందని, బీజేపీ కుట్రలతో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ముప్పాళ్ల చెప్పారు. మొదటిసారి కాంగ్రెస్ వైఫల్యాలు, కుంభకోణాలను బూచిగా చూపి గద్దెనెక్కిన బీజేపీ...ఐదేళ్ల క్రితం పుల్వామా, సర్జికల్ దాడులు, చైనాను అడ్డుపెట్టుకొని గెలుపొందిందని, ఇప్పుడు రాముడిని వాడుకుంటుందని నిందించారు. జగన్ పాలనలో దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయని, జగన్ ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడాలని ముప్పాళ్ల విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ పోరాడుతోందని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళదామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, వ్యవసాయం సంక్షోభంలో పడిందని, ఆక్వా రంగం కుదేలైందని, దీనికి జగన్ సర్కారు బాధ్యత వహించాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ అమలు చేయాలన్నారు. సామాజిక పింఛన్లు ఆరు వేలకు పెంచాలని, వికలాంగులకు ఏడు వేలివ్వాలని, అర్హులైన భార్యాభర్తలు ఇద్దరికీ సామాజిక పింఛన్లు అందచేయాలని, అరవై ఏళ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర పరిణామాలను నిశితంగా గమనిస్తూ ముందుకు వెళ్లాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజల తరపున పోరాడాలన్నారు. జనంలోకి పార్టీని తీసుకెళ్లాలని, పార్టీ శాఖలు బలోపేతం కావడానికి కృషి చేయాలని కోనాల కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, కళింగ లక్ష్మణరావు, జిల్లా సమితి సభ్యులు నామాన వెంకటేశ్వరరావు, సనపల శ్రీనివాస్, వైవీ ఆనంద్, కోన గొల్లయ్య, కర్రి సూరిబాబు, మండల నాగేశ్వరరావు, జయకృష్ణ, నెక్కంటి క్రాంతికుమార్, ఆరేటి మృత్యుంజయుడు తదితరులు పాల్గొన్నారు.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలు

మంత్రి బొత్సకు ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: డీఎస్సీ 2003 బ్యాచ్‌కు చెందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఎస్టీయూ వినతిపత్రం అందజేసింది. ఈ మేరకు బుధవారం విజయవాడలోని మంత్రి బొత్స క్యాంపు కార్యాలయంలో ఆయనను ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయిశ్రీనివాస్, హెచ్.తిమ్మన్న కలసి సమస్యలు వివరించారు. 2008, 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. 2008 డీఎస్సీ ఎంపిక విధానంలో జరిగిన పొరపాట్ల వల్ల నష్టపోయిన అభ్యర్థులను 2021 జులైలో ఎంటీఎస్ విధానం ద్వారా ఒప్పంద ప్రాతిపదికన ఎస్జీటీలుగా నియమించారని, వారిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలని తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చిందని గుర్తుచేశారు. ఆ తీర్పు ఆధారంగా 2008 డీఎస్సీ ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ ఉత్తర్వులు అమలు జరిగేలోగా తాత్కాలికంగా 100 శాతం గ్రాస్ పే అమలయ్యేలా చూడాలన్నారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అందులో చాలామంది వెంటనే పదవీ విరమణ చేశారని, వారికి పెంచిన 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం కానందున 679 ఎంఈవో పోస్టులు సృష్టించి, వాటిని ఎంఈఓ 2 పేరుతో ప్రభుత్వం నియమించిందని గుర్తుచేశారు. ఎంఈవో1, ఎంఈవో 2 పేరుతో కాకుండా ఎంఈవో(ప్రభుత్వ),ఎంఈవో(పీఆర్)గా మార్చాలని కోరారు. అందులో సీనియర్ ఎంఈవోకు డీడీఓ అధికారాలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనే లక్ష్యంగా

7, 8, 9 తేదీల్లో ఢిల్లీలో పోరు

చలసాని శ్రీనివాస్, లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విభజన హామీల అమలే లక్ష్యంగా పోరాడుతున్నట్లు ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చలసాని శ్రీనివాస్, జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీకాకుళంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ముమ్మడి ఆస్తుల పంపకాలలో రాష్ట్రానికి రావలసిన వాటా అప్పగించాలని కోరారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక గనులు కేటాయించాలని, నిధులు సమకూర్చాలని, అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కేంద్ర విద్యా సంస్థలు నెలకొల్పి నిధులు సమకూర్చాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ ఏకమై ఆంధ్రుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తమ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో ఢిల్లీ సాక్షిగా పోరాటాన్ని సాగించబోతున్నట్లు చలసాని శ్రీనివాస్, జేడీ లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ సమావేశంలో సాధన సమితి జిల్లా అధ్యక్షుడు జి.నర్సునాయుడు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు చాపర వెంకటరమణ, డి గోవిందరావు సీపీఎం నేతలు సింహాచలం, అమ్మన్ నాయుడు, విశ్రాంతి డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, బీసీ న్యాయవాదుల సంఘ ప్రతినిధులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, కిల్లి మార్కండేయులు, విశ్రాంత జెడ్పీసీఈవో సురంగి మోహనరావు, ఎస్ఎన్ రావు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమాలు

- 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి
- ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సీ2జీ 50 శాతం ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా ఒక పర్యాయం రైతులకు రుణ మాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ ఉపశమనం చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతన చట్టం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించి 200 రోజులు పని దినాలు పెంచాలని, వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్, కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్య వేదిక సంయుక్తంగా పిలుపునిచ్చాయి. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపును జయప్రదం చేయడానికి బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు అధ్యక్షతన కార్మిక, కర్షక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. బంద్, సమ్మెలో కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నాయకులు కోరారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో జి.ఓబులేసు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికారం పొందేందుకు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి హిందుత్వ వాదనను ప్రధాని మోదీ తెరమీదకు తీసుకువస్తున్నారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరింత ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హోదా నిరాకరించిందని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయడం లేదని, జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైల్వే జోన్‌కు ఎగనామం పెట్టిందని, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని, గతంలో మాదిరిగానే ఉచిత విద్యుత్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం-2022ను వెనక్కి తీసుకోవాలని కోరారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా మోసగిస్తోందని, వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసీ తదితర సంస్థలన్నింటినీ అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తోందని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలని కోరారు. ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మర్రిరెడ్డి వెంకటరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సుబ్బరావమ్మ, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బాలు మాట్లాడారు. తొలుత అనకాపల్లికి చెందిన రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ ఎ.బాలకృష్ణ మృతికి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు సంతాప తీర్మానం పెట్టారు. బాలకృష్ణ చిత్రపటానికి కృష్ణయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు (బీకేఎంయూ) సీహెచ్ కోటేశ్వర రావు, జాగృతి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరీదు ప్రసాద్, ఇఫ్టూ రాష్ట్ర నాయకులు పోలారి, రవిచంద్ర, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు యు.వీరబాబు, విశ్రాంత ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాసరావు, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ, రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జొన్న శివశంకర్, కె.అజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోటా కల్యాణ్ పాల్గొన్నారు.

మెగా మోసాన్ని నిరుద్యోగులు క్షమించరు

సీఎం జగన్‌కు విద్యార్థి, యువజన సంఘాల హెచ్చరిక

విశాలాంధ్ర-విజయవాడ: మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి మోసం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నిరుద్యోగులు క్షమించరని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ పేర్కొన్నాయి. అప్రంటిస్ విధానం తెచ్చి నిరుద్యోగులను నిలువునా ముంచేశారని వేర్వేరు ప్రకటనలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్‌బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్ దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ పేరిట మోసం చేసిన ప్రభుత్వాన్ని నిరుద్యోగులు కూల్చుతారని హెచ్చరించారు. మెగా డీఎస్సీ లేకపోతే మెగా ఓటమి తప్పదని తేల్చిచెప్పారు. నాణ్యమైన విద్యా ప్రతి ఒక్కరికి అందాలని చెప్తున్న జగన్ విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. నాడు-నేడు పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నామంటున్నారు కానీ గోడలకు రంగులు తప్ప మరేమీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. టీచర్లే లేకపోతే ఎంత ఖర్చు చేసినా ఫలితం ఏముంటుందని ప్రశ్నించారు. 25వేల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహిస్తామని నాడు చెప్పారుగానీ నేటికీ అందుకు చర్యలు లేవని విమర్శించారు. చావు కబురు చల్లగా చెప్పినట్లు 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం మోసం కాక మరేమిటని నిలదీశారు. అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తనిఖీ పేరిట దోపిడీ

సీపీఎం నేతల విమర్శ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: వాహనాల ఫిట్‌నెస్ తనిఖీ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలు, వారి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున దోపిడీకి సిద్ధమయ్యారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు విమర్శించారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల పేరుతో పెద్ద, చిన్నవాహనాల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిడ్డింగ్‌కు ఆహ్వానించిందని, బిడ్డింగులను ఎక్కువ చెల్లించే వారికి కేటాయిస్తామని నిబంధన పెట్టిందన్నారు. అంటే ఆ భారాన్ని వాహన యజమానుల నుంచి వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పలుకుబడి కలిగిన కొంతమంది పెద్దలు, వారి కుటుంబ సభ్యులు బినామీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ ఏడాది అక్టోబరు నాటికి బిడ్డింగ్ పూర్తి చేయాలని కేంద్రం ఆదేశిస్తే...రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒకడుగు ముందుకేసి ఇప్పుడే టెస్టింగ్ సెంటర్లకు జాతీయ రహదారుల పక్కన స్థలాలు కేటాయించే పనిచేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందే వాహన యజమానుల నుంచి పెద్దఎత్తున దండుకునేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. ప్రమాదాలు జరుగుతున్నాయని కేంద్రం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, వాస్తవంగా రోడ్లు సరిగా లేవని, డివైడర్లు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయడం లేదని, అత్యంత వేగవంతమైన వాహనాలు నడిపేందుకు వీలుగా రోడ్లు లేవని, డ్రైవర్లకు తగిన శిక్షణ కూడా లేదని, అందువల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పదోతేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా సీపీఎం ప్రజానిధి క్యాంపెయిన్ నిర్వహిస్తోందని శ్రీనివాసరావు, బాబురావు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాల నిర్వహణ కోసం ప్రజల నుంచే డబ్బులు అడుగుతున్నామని వివరించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు కార్పొరేట్ కంపెనీలు నిధులు సమకూరుస్తున్నాయని విమర్శించారు. సెర్ప్, మెప్మా, మహిళా సాధికారత సంస్థల్లో పనిచేస్తున్న వీవోఏ, ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఎం జగన్‌కు సీపీఎం నేతలు లేఖ రాశారు.

సమగ్ర యువజన విధానం అమలు

చట్టసభల్లో యువతకు అధిక సీట్లు: లెనిన్ బాబు డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతోందని, ఈ సమస్య పరిష్కారానికి అధికార-విపక్షాలు పూనుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు అన్నారు. సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలని, ఉద్యోగాలు ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి కల్పించాలని, చట్టసభల్లో యువతకు అధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లెనిన్‌బాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల క్రమంలో అధిక స్థానాలిచ్చి యువతను ప్రోత్సహించాలని రాజకీయ పార్టీలను కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల మూత, కొత్త పరిశ్రమలు లేక నిరుద్యోగం 16శాతం మేర పెరిగిందని తెలిపారు. ఇచ్చిన హామీల అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ఆచరణ సాధ్య హామీలే ఎన్నికలప్పుడు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ అధ్వర్యంలో యూత్ మేనిఫెస్టో తయారు చేసి అన్ని పార్టీలకు అందిస్తామని తెలిపారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక నిరుద్యోగుల వయస్సు మించిపోతోందన్నారు. ప్రభుత్వ శాఖలో ఖాళీ ఉద్యోగాలపై ప్రతి సంవత్సరం శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు వాటని భర్తీకిగాను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇయర్ క్యాలెండర్ పాటించాలని కోరారు. నిరుద్యోగులకు నెలకు రూ.10వేల భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి కోసం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్, వసతి, మెటీరియల్ అందించాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల పోస్టులు భర్తీ చేయకుండా కేవలం 6వేల పోస్టులు భర్తీ చేస్తామనడం సిగ్గుచేటన్నారు. ఏడేళ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు లేవని లెనిన్‌బాబు విమర్శించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు ఆనంద్ కుమార్, సంతోశ్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ, నాయకులు శ్రీకాంత్, షకీల్, అశోక్ పాల్గొన్నారు.

శిరోముండనం కేసు విచారణ పునఃప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న తోట త్రిమూర్తులు 2006లో జరిగిన ఉపఎన్నికల్లో తనకు ఓటు వేయలేదన్న కక్షతో ఐదుగురు దళిత యువకులను కొట్టి...ఇద్దరికి శిరోముండనం చేసిన కేసు విచారణ బుధవారం తిరిగి ప్రారంభమైంది. బాధితుల కులంపై నిందితుడు అభ్యంతరం చెప్పడంతో 2019లో ఈ కేసు విచారణపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీనిపై 2021లో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. బాధితులను ఎస్సీలుగానే గుర్తించి కేసు విచారణ కొనసాగించాలని హైకోర్టు గత డిసెంబరులో ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో విశాఖ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధానికి సంబంధించిన ప్రత్యేక కోర్టు విచారణ ప్రారంభించింది. వెంకటాయపాలెం శిరోముండనం బాధితులు కోటి చినరాజు, దడాల వెంకటరత్నం కోర్టుకు హాజరై తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సత్యనారాయణమూర్తి వాదనలు వినిపించారు. న్యాయమూర్తి డి.శ్రీధర్ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు. స్టేను అడ్డుపెట్టుకొని కక్షసాధింపుతో బాధితుల పిల్లలకు విద్యా దీవెన వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిలిపి వేసిందని, హైకోర్టు ఉత్తర్వులతో వాటిని పునరుద్ధరించాలని విశాఖ దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు.

జగన్ పాలనలో అభివృద్ధి ఏదీ?

- వైసీపీ నాయకులు చర్చకు సిద్ధమా...
- ఈశ్వరయ్య ప్రశ్న

విశాలాంధ్ర- రాయచోటి: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ప్రశ్నించారు. సీపీఐ జిల్లా కార్యాల యంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టి, జిల్లాలను విభజించిన తర్వాత అన్నమయ్య జిల్లాను ఏమి అభివృద్ధి చేశారో అధికార పార్టీ నాయకులు చెప్పాలని, అభివృద్ధి చేసి ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. కడప-బెంగళూరు రైల్వే లైను కూడా అవసరం లేదని రాసిచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. జిల్లా ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకు అయినా ఒక్క పైసా నిధులు కేటాయించారా?, వెలిగల్లు ప్రాజెక్టు, ఝరికోన ప్రాజెక్టుల కుడి, ఎడమ కాలువలను పూర్తి చేశారా అని నిలదీశారు. హంద్రి-నీవా కాలువకు నిధులు ఇవ్వలేదని తెలిపారు. మదనపల్లె ప్రజల దాహార్తి తీర్చే సమ్మర్ స్టోరేజ్‌కు నిధులు ఇచ్చి పూర్తి చేయ లేదన్నారు. సుండుపల్లి, వీరబల్లి ప్రాంతాల దాహార్తి తీర్చే రోళ్లమడుగు ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని విమర్శించారు. పింఛా, అన్నమయ్య ప్రాజెక్టులు కొట్టుకుపోయి ఆ వరద ఉధృతిలో 32 మంది ప్రాణాలు పోవ డంతో పాటు మూగ జీవాల మృతికి వైసీపీ నాయకులే కారణమన్నారు. జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని, మంగంపేట బైరటీస్‌లో అవినీతి తారస్థాయికి చేరిందని, దానిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో భూములన్నీ సస్పెన్షన్‌కు గురైన జిల్లా కలెక్టర్ గిరీశా కనుసన్నల్లోనే దోచుకున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా సమగ్ర అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధిపైనే అజెండా ఉండే విధంగా పోరాటం చేయాలని ఈశ్వరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ చేసే పోరాటాలకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు టి.రాధాకృష్ణ, సాంబశివ, సిద్దిగల శ్రీనివాసులు, విశ్వనాథ నాయక్, మండెం సుధీర్, మురళి, వెంకటేష్, కోటేశ్వరరావు, సుమిత్రమ్మ, చిన్నయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మణి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు.

కృష్ణంరాజుకు జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సీనియర్ పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజుకు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ 'తెలుగు భాషారత్న జీవన సాఫల్య పురస్కారం' ఇస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు పత్రికా రంగానికి, తెలుగు భాషా వికాసానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం ఉదయం నాగార్జున విశ్వవిద్యాలయం డైక్‌మెన్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తామని విజయబాబు తెలిపారు. కృష్ణంరాజు 37 సంవత్సరాలపాటు పాత్రికేయ వృత్తిలో కొనసాగారు. తెలుగు, ఆంగ్ల పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేశారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో 15 పుస్తకాలు రచించారు. అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు పొందారు. జర్నలిస్టు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న కృష్ణంరాజు...నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) సౌత్ ఇండియా కార్యదర్శిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం 'జర్నలిస్ట్ న్యూస్ అండ్ వ్యూస్' అనే ఆంగ్ల మాస పత్రికకు ముఖ్య సంపాదకులుగా ఉన్నారు. వివిధ అంశాలపై సుమారు ఐదువేల వ్యాసాలు, 900 సంపాదకీయాలు రాశారు. నాలుగు వేలకు పైగా టీవీ డిబేట్లలో పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: భూపేష్

విశాలాంధ్ర–యర్రగుంట్ల : పురపాలిక పరిధి రాజీవ నం ప్రాంతానికి చెందిన పలు ముస్లిం కుటుంబాలు బుధవారం నియోజకవర్గ ఆ పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫాతో పాటు పలు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరిందని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలోని పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భూపేష్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రేణులకు పార్టీలో చేరిన మస్తాన్ అల్పాహారం ఏర్పాటు చేశారు. పార్టీలో చేరిన వారిలో దస్తగిరి, హాజీ, ఖాసిం పీరా, బాషా, సుధీర్, ఎస్.దస్తగిరితో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పట్టణ, మండల బాధ్యులు ఎస్. సంజీవ్‌రెడ్డి, మాలేపాడు మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కల్లూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు వడ్డెమాని వెంకటశివారెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

టిడిపి మండల మైనార్టీ కార్యదర్శిగా ఫయాజ్

విశాలాంధ్ర– వేంపల్లె: వేంపల్లె మండల టిడిపి మైనార్టీ కార్యదర్శిగా ఫయాజ్‌తో పాటు బిసి మండల ఉపాధ్యక్షుడిగా మడక శ్రీనివాసులును నియమించినట్లు మండల కన్వీనరు రామమునిరెడ్డి తెలిపారు. వీరికి స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నియామక పత్రాలను అందజేసినట్లు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి కోసం కష్టపడి కృషి చేస్తున్నందున వారికి సముచిత పదవులను అప్పగించామన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఓటర్ల వద్దకు వెళ్లి ఓటిపిలు ఎక్కువగా సేకరించారన్నారు. టిడిపిలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు.తమకు పదవులు లభించేందుకు కృషి చేసిన టిడిపి నాయకులకు ఫయాజ్, శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే ప్రధానంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, నాయకులు నిమ్మకాయల దర్బార్, తెలంగాణవలి,ఆర్‌వి రమేష్, రామసుబ్బారెడ్డి, వీరభద్ర, పాపిరెడ్డి, గోగుల మల్లికార్జున, దక్కా రమేష్, డాక్టర్ కరముల్లా, సయ్యద్‌పీరా అలియాస్ మహబూబ్ షరీఫ్, వెంకటయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

విశాలాంధ్ర – మైదుకూరు: మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో మైదు కూరు ఎర్ర చెరువుకు ఎస్సార్ టు నుండి నీటిని విడుదల చేసి చెరువును నింపి త్రాగునీటి సమస్య పరిష్క రించాలని కోరుతూ మైదుకూరు మున్సిపాలిటీ తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపల జగన్ ఏపీ రవీంద్ర బి ఎన్ శ్రీనివాసులు, పాశం మారుతి,పాశం సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి మహిళను లక్షాధికారిని చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రవిరెడ్డి

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక సీఎస్ఐ టౌన్ చర్చి మైదానంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలా పురం ఎమ్మెల్యే పి. రవిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటూ లక్షాధికారిని చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి, తనయుడు జెడ్పిటిసి సభ్యులు నరేంద్ర రామానుజన్ రెడ్డిలు అన్నారు. వైయస్సార్ ఆసరా 4 వ విడత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 45నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు వైయస్సార్ చేయూత ద్వారా రూ రుణాలు అందించారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర మహిళలు అన్ని విధాలుగా నష్టపోయారని గుర్తు చేశారు. అమ్మ ఒడి తల్లిదండ్రుల బాధ్యత అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేనమామ లాగా తన బాధ్యత తీసుకు న్నారన్నారు. రాబోయే ఎన్నికలలో మీరందరూ ఆశీర్వదిస్తే రాష్ట్రంలోని 175 సీట్లకు 170 సీట్లు చేసుకుంటామని చెప్పారు. సీఎంను ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. టిడిపి ప్రభుత్వంలో అమలైన పథకాలు ప్రజలు ఆలోచించాల్సిన విషయం ఎంతో ఉందని తెలిపారు. విద్యా వైద్యం రంగానికి సీఎం జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని మీకు ఎవరు మేలు చేశారో గుర్తింపు వారికి పట్టం కట్టాలని వారి కోరారు. కమలాపురం మండలం లోని.800 స్వయం సహాయక సంఘాలకు వైయస్సార్ ఆసరా నాలుగో విడతగా 65329250 రూపాయల చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మండల అధ్యక్షు రాలు గండి భారతి, జడ్పిటిసి సుమిత్ర, కన్వీనర్ ఉత్తమ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి, జెడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, మార్జోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ సాదిక్, ఆర్ వి ఎన్ ఆర్. వార్డు కౌన్సిలర్లు మండల ప్రత్యేక అధికారి ఏవి నరసింహారెడ్డి మండల అభివృద్ధి అధికారిని జ్యోతి అధికారులు పాల్గొన్నారు.

ఫహాద్ అహ్మద్ సూరికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : మొట్ట మొదటి సారిగా ఒక తెలుగు వారు మన రాష్ట్రానికి చెందిన కర్నూల్ పట్టణానికి చెందిన ఫహాద్ అహ్మద్ సూరి కి అరబ్ దేశాలలో ప్రాముఖ్యత భావించే సౌదీ అరేబియా జెద్దా లో భారత కాన్సులర్ జనరల్ గా నియమితులైనందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ నాన్ ప్రెసిడెంట్ తెలుగు సొసైటీ ఏపీ ఎన్ఆర్టిఎస్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై సలహాదారులు మేడపాటి వెంకట్ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కువైట్ భారత రాయబార కార్యాలయంలో పని చేసేటప్పుడు మిషన్ వందే భారత్ లో కీలక పాత్ర పోషించి భారతీయులను అత్యవసర పరిస్థితుల్లో భారత్ కు తరలించడం లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ముఖ్యంగా కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ నిల్వలను భారత్ కు తరలించడం లో ముఖ్య పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి, ఏపీఎన్ఆర్టిఎస్ కువైట్ కో ఆర్డినేటర్స్ కు సానుకూలంగా సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఏపీఎన్ ఆర్టిఎస్ కో ఆర్డినేటర్స్ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్ మాట్లాడుతూ నా కువైట్ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ అవర్నెస్ క్యాంప్ సందర్భంగా విజిట్ చేసినప్పుడు ఫహాద్ అహ్మద్ సూరి ని కలవడం జరిగింది. వారు ఎల్లప్పుడూ విదేశాలలో ఉన్న మన భారతీయులు ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో ఉన్న మన తెలుగు వారి సమస్యలు గురించి పరిష్కరించేందుకు ఆలోచి స్తుంటారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కువైట్ ప్రభుత్వం కువైట్ లో ఉన్న భారతీయులను ఇల్లీగల్ గ ఉన్న వారికి ఎటువంటి కేసులు లేకుండా ఇండియా వెళ్లి పోవచ్చు మరల తిరిగి వచ్చే దానికి అవకాశం కల్పించి అమ్నెస్టీ (క్షమాభిక్ష) పెట్టినప్పుడు అవుట్ పాస్పోర్ట్ తయారు చేసే విషయంలో ఏపీ ఎన్ఆర్టిఎస్ కువైట్ పూర్తి సహాయ సహకారాలు అందించారు. ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జెద్దా లో ఉన్న మన తెలుగు వారికి కూడా, సౌదీ లో ఉండే ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులకు సహకారాలు అందించాలని మనవి చేశారు.

జగనన్న ప్రభుత్వంలోనే మహిళా అభివృద్ధి

4వ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : జగనన్న ప్రభుత్వంలోనే మహిళా అభివృద్ధి జరుగుతోందని ప్రభుత్వం నవరత్నాలులో భాగంగా వైయస్సార్ ఆసరా పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే వైయస్సార్ ఆసరా అని ఎమ్మెల్యే డా.సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలో 4వ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రతి మహిళా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటూ లక్షాధికారిని చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర మహిళలు అన్ని విధాలుగా నష్టపోయారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని మీకు ఎవరు మేలు చేశారో గుర్తించి వారికి పట్టం కట్టాలని వారి కోరారు. అనంతరం డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధికారి పీడీ, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల కన్వీనర్ సి.బాషా, జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, వైస్ ఎంపీటీసీ రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు వెంగళరెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు సంఘాలు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన వారిని విధుల నుంచి తొలగించాలి: సీపీఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేలి సిపిఐ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్వేలు మండలంలోని పోలేపల్లి గ్రామంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 21 గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గ్రామంలో లేని వారి పేర్లతో మస్టర్లు వేసి బిల్లులు మంజూరులో అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అవినీతి అక్రమార్జనకు పాల్పడే సిబ్బంది ఉన్నంతవరకు ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరగదన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని ఎడల సంబంధిత జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.

గ్రామాభివృద్ధిపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 14 మరియు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తే ఆ నిధులను పక్కదారి పట్టించి గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, త్రాగు నీరు, రోడ్లు, కాలువలు, విద్యుత్ లేక అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామీణ ప్రాంతాలున్నాయని అన్నారు. వాలంటీర్ మరియు సచివాలయాల వ్యవస్థల ద్వారా ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌కు విలువ లేకుండా పోయిందన్నారు. జగన్ ప్రభుత్వం ల్యాండ్, శ్యాండ్ మాఫియా, లిక్కర్‌మాఫియాలు రాజ్యమేలుతున్నాయని వీటిని అరికట్టాలన్న ఆలోచన ముఖ్యమంత్రి జగన్‌కు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రొద్దుటూరులో ల్యాండ్, శాండ్ మాఫియాతో పాటు క్రికెట్ బెట్టింగ్, జూదం, మట్కాలాంటి అసాంఘీక కార్యక్రమాలు అరికట్టడంలో ఇక్కడి పోలీసులు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు వెంకటకొండయ్య, వద్ది బాలుడు, అమీర్‌బాషా, వెంకటరామిరెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో పనితీరు ప్రశంసనీయం

జడ్పీటీసీ బాలయ్య కితాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ఎంపీడీవోగా విధులు నిర్వ హించి తాజాగా బదిలీపై వెళుతున్న భాగ్యలక్ష్మీ పనితీరు ప్రశంసనీయమని జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కితాబునిచ్చారు. బుధవారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ సుదూర ప్రాంతం నుంచి ఇక్కడ విధులకు సకాలంలో హాజరవుతూ అటు ప్రజా ప్రతి నిధులు, ఇటు ప్రభుత్వ యంత్రాంగంతో సఖ్యతగా వ్యవహరించి అందరి మన్ననలు పొందడం హర్షనీయమన్నారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం ద్వారా ప్రజల నుండి ప్రశంసలు దక్కేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ఎంపీడీవో భాగ్యలక్ష్మిని దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పలువురు బొకేలు అందజేశారు. అంతకు ముందు సమావేశంలో అధికారులు తమ పరిధిలోని అంశాల ను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రంతులయ్య, మండల విద్యాశాఖాధికారులు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఏపీఎం జగదీశ్వరి, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నాశీను పాల్గొన్నారు.

నీలకంఠారెడ్డి నేత్రదానం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కొవరంగుట్టపల్లెకు చెందిన రాచమల్లు నీలకంఠారెడ్డి బుధవా రం నేత్రాలను దానం చేశారు. నీలకంఠారెడ్డి వేకుమజామున మృతిచెందారు. దీంతో ఆయన భార్య అరుణమ్మ కుమారుడు అనిల్‌కుమార్‌రెడ్డి,కుమార్తె సంధ్య, కోడలు గంగామహేశ్వరిలు నేత్రదానానికి అంగీకరిస్తూ పులివెందుల స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు కబురు పంపారు. అనంతరం రాజుతో పాటు నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ వారిరువురు నీలకంఠారెడ్డి స్వగృహానికి చేరుకుని కార్నియాలను సేకరించి అనంతరం వాటిని హైదరాబాద్ అగర్వాల్ నేత్రనిధికి పంపా రు. రాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులు మరణించినప్పుడు నేత్రదానంపై అవగాహన పొంది, తర్వా 9966509364 అలాగే 7093294537 సెల్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం వల్ల ఇరువురికి చూపు ప్రసాదించిన వారవుతారన్నారు. ప్రతి కుటుంబ నేత్రదాన ప్రక్రియను కుటుంబ సంప్రదాయంగా అలవరచుకోవాలని తెలిపారు. నేత్రదానం చేసేందుకు సహకరించిన నీలకంఠారెడ్డి కుటుంబ సభ్యులకు .మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, ఉపాధ్యాయుడు మహేశ్వరరెడ్డి, డీఈఈ జగదీశ్వర్‌రెడ్డిలకు సేవా సమితి బందం కృతజ్ఞతలు తెలియజేశారు.

రైల్వేకోడూరు అర్బన్ సిఐగా టి.బాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అర్బన్ సిఐగా టి.బాబు బుధవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల త్రి టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ పదోన్నతి పై వచ్చి రైల్వేకోడూరు అర్బన్ సిఐగా భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉంటానన్నా రు. పోలీసులకు స్థానికులు సహకారం అందించినప్పుడే ప్రశాం త వాతావరణం ఏర్పడుతుందన్నారు. అసాంఘీక కార్యకలా పాల నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. పోలీసు నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : గ్రామాలు అభివృద్ధి చెందా లన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ గ్రామాల్లోనే ప్రజలకు ఉపయో గపడే అన్ని ప్రభుత్వ సదుపా యాలన ఏర్పాటు చేయడం జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామనపల్లె గ్రామంలో 24 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, ఇరవై ఒక్క లక్ష రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను సికే దీన్నే జడ్పీటీసీ సభ్యుడు యువనేత నరేన్ రామానుజుల రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు, అందులో భాగంగానే గతంలో ఏ పనులు కావాలన్నా గ్రామాల నుండి మండల మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లేవారని జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ కార్యాలయాలను గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాక రైతులకు గ్రామాలలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా ఎరువులు విత్తనాలు అందించడంతోపాటు అధికారుల సూచనలు అందివ్వ డం తో లాభసాటిగా మారిం దన్నారు. పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించు కునేందుకు నిరుపేదలు ఇబ్బంది పడకూడదు అన్న లక్ష్యంతో ఆయా గ్రామాలలో వైయస్సార్ విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అంతకుముందు మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో 45 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 24 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, అలాగే ముళ్లపల్లి గ్రామంలో సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామణ శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మహీంద్రా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీవన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), యువ నాయకులు రఘురామి రెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్, అబ్దుల్ రబ్బు, కోఆప్షన్ నెంబర్ వారిష్, అధికారులు ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, డాక్టర్ చెన్నారెడ్డి, ఏపీఎం గంగాధర్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

కనుమరుగువుతున్న ధనియాల పంట

విశాలాంధ్ర-పులివెందుల: కాలగమ నంలో ధని యాల పంట కనుమరుగవుతోంది. ముఖ్యంగా రబీ సీజన్‌లో ధనియాల పంట సాగు చేయడం రైతులకు పరి పాటి. అయితే గత కొంత కాలంగా ధనియాల పంట సాగు తగ్గుతూ వస్తోంది. ఈ దఫా కేవలం 10శాతం కూడా ధనియాల పంట కనిపించలేదు. అతి సలువుగా దిగుబడి వచ్చే పంటలల్లో ధనియాల పంట ఒకటి. కేవలం 60 నుంచి 70రోజుల్లో దిగుబడి ఇళ్లు చేరుతుందని రైతులు చెబుతున్నారు. చీడలు, తెగుళ్లు బెడద కూడా తక్కువగా ఉంటుంది. పూతదశలో కేవలం గంధకం చల్లితే పంట దిగుబడి చేతికందు తుందన్నారు. కలుపు నివారణ చర్యలు కూడా పెద్దగా ఉండవన్నారు. ప్రస్తుతం ధర కూడా ఆశాజనకంగా ఉంది. కానీ రైతులు ఎందుకో ధనియాల పంట సాగుపై మక్కువ చూపలేదు. గతంలో వర్షాధారంపై ధనియాల పంట సాగు చేసేవారు. చలికాలంలో కురిసే మంచు ఆధారంగా కూడా ధనియాల పంట పండుతుందని రైతులు వెల్లడించారు. ప్రస్తుతం కృష్ణాజలాలు అందుబాటులో ఉన్నా కూడా ధనియాల పంట మినహా మిగిలిన పంటలపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతంలో పండించిన ధనియాలను ఇతర ప్రాంతా లకు ఎగుమతి చేసేవారు. ధనియాలు ఆరోగ్యపరంగా కూడా ఉపయోగపడతాయి. డిసెంబరులో సాగు చేస్తే సంక్రాంతికి దిగుబడి ఇళ్లు చేరుతుంది. కానీ ధనియాల పంట గ్రాసానికి పనికిరాదని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ధనియాల పంటను సాగు చేయాలన్న ఉత్సాహం రైతుల్లో ఉండాలి. అలాగే పంటను సాగుచేయాలనే ప్రోత్సాహం అధికారులకు ఉండాలి. లేదంటే ధనియాల వంటి పంటలు భవిష్యత్‌లో పూర్తిగా అంతరించిపోయే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం ధనియాల పంటను ప్రోత్సహించాలని ఆశిద్దాం.

బద్వేలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయ జ్యోతి

విశాలాంధ్ర-కాశినాయన : బద్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కలసపాడు కు చెందిన ఎన్ డి విజయ జ్యోతి పేరు ఖరారు అయినట్లు తెలిసింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లో కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే వారిని ఎంపిక చేసే క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పిసిసి, వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ ఏ సత్తార్ , కడప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలసి విజయవాడలో కడప జిల్లాలో పోటీ చేసే అభ్యర్థుల విషయమై కసరత్తు చేశారు ఈ సందర్భంగా గతంలో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ శాతం ఓట్లతో అపజయం పాలైన విజయ జ్యోతి బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా నియమిం చనున్నట్లు తెలిసింది గతంలో 2014 శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన ఎన్ డి విజయ జ్యోతికి బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో బంధువులు స్నేహితులు పలువురు అభి మానులు ఉన్నారు వృత్తి రీత్యా రాయలసీమ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా , కలసపాడు పోరుమామిళ్ల ,బద్వేల్, కాశి నాయన తదితర ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో అత్యధిక ఓటుబ్యాంకు ఉందని మేధావులు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు ప్రస్తుతం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసేందుకు చైతన్యవం తులైన ప్రజలు ఓటర్లు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నా రు. వైయస్ షర్మిల పిసిసి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుం దన్న అభిప్రాయం జిల్లా ప్రజలను బలంగా నాటు కున్నట్టు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీల నుండి సీని యర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది కాబట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించవచ్చు అని చెప్పి నియోజకవర్గ మం డల గ్రామస్థాయిలో ప్రజలు మేధావులు పార్టీ కార్య కర్తలు సానుభూతిపరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సావిత్రమ్మ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-వేంపల్లె: విద్యాభివృద్ధికి ఉపాధ్యా యురాలు సావిత్రమ్మ చేసిన సేవలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. వేంపల్లె మండలం చింతలమడుగపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆమె పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సావిత్రమ్మ, రాఘవరెడ్డి దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిస సమావేశంలో వక్తలు మాట్లాడుతూ విధి నిర్వహణలో సావిత్రమ్మ సుమారు 34 సంవత్సరాలకు పైబడి అటు పాఠశాలల అభివృద్ధికి ఇటు విద్యార్థుల సంక్షేమానికి అందించిన సేవలు ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారన్నారు. విధి నిర్వహణలో ఆమె నిక్కచ్చిగా వ్యవహరించేవారన్నారు. దైనందిన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ ప్రయోజకులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. అన్నికంటే సమయపాలన పాటించడంలో ఆమెకు ఆమెయే సాటి అన్నారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలను తు.చ తప్పక పాటించడంతో సావిత్రమ్మ అధికారుల నుంచి మననలనను పొందారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్టీయు నేత సంగమేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటసీ సభ్యుడు గంగరాజు, ఎంఈఓ-1 జాఫర్, ఎంఈఓ-2 స్టాలిన్, పులివెందుల ఎంఈఓ బండి వీరారెడ్డి, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం : బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడుతామని టిడిపి పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బాకరాపురంలో బుధవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో కలియ తిరిగారు. టిడిపి-జనసేన కూటమి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో తాము వెళ్లినచోట బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పులివెందుల ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారన్నారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో సరైన పాలన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి విజయం సాధిస్తుందని, అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కొద్ది రోజులు ఓపికపడితే అంతా సవ్యంగా సాగిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పరిదిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు జరిగాయిని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. లయన్స్ కంటి వైద్యులు డాక్టర్ నివేదిత కంటి శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు 19 మంది కి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ అంధత్వాన్ని రూపుమాపడమే లక్ష్యంగా మదనపల్లి లయన్స్ క్లబ్ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోని పేద కుటుంబాలలో అంధత్వం తో ఇబ్బంది పడుతున్న వారికి అది సమస్య కాకుండా చూడాలనే ఉద్దేశ్యం తో లయన్స్ క్లబ్ సేవలను అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు, జివిస్టి మెంబర్ లయన్ మహేష్, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో బాలల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: బాలల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా సంస్థ వారు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయశాఖ అడ్వకేట్ మీనా కుమారి , అడ్వకేట్ బాల జ్యోతి , పారా లీగల్ వాలంటీర్స్ కృష్ణమూర్తి బృందంతో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గత 22 సంవత్సరాలుగా వీధి బాలలు మరియు నిరాధారణకు గురైన పిల్లలను వెతికి వారికి కావలసిన విద్య, వైద్యం, ఆహారం,ఆరోగ్యం, వృత్తిరీత్యా విద్య నేర్పించి సమాజంలో స్వశక్తితో జీవించడం కోసం కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తుందని తెలియజేశారు. అడ్వకేట్ మీనా కుమారి మాట్లాడుతూ పిల్లలు వారి యొక్క హక్కులు మరియు వారికి ఏర్పాటు చేసిన చట్టాల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగపరచుకుంటూ భావి భారత పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. అడ్వకేట్ బాలజ్యోతి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క సేవలను అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందాన్ని వారి అంకిత భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా సంస్థ అడ్వకేట్ బాలజ్యోతి అడ్వకేట్ మీనా కుమారి పారా లీగల్ వాలంటీర్స్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ , జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి న ము చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గిరిజమ్మాల్, జనార్ధన,రెడ్డి శంకర్, రెడ్డి ప్రసన్న, పి మధు, గులాబ్ జాన్, మరియు చిన్నారులు పాల్గొన్నారు.

20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం: ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనంతో పాటు -ఒకరిని అరెస్ట్ చేసినట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.బి.శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్ పరిధిలోని కె వి. పల్లి మండలంలో పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు వగళ్ల తండా వద్ద దాడులు నిర్వహించి 20 లీటర్ల నాటు సారాయి నీ స్వాధీనం చేసుకుని బానవత్ ద్వారక నాయక్,(38) అను వ్యక్తి పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడమైనదని తెలిపారు. ఈ దాడిలో పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐ లక్ష్మీ నరసయ్య సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర -పీలేరు : జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్‌కు ఘనంగా భారతీయ అంబేద్కర్ సేన సంఘ నాయకులు పాలకుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాస్ సేన సంఘ నాయకులు,బీసీ సంఘ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పీలేరు మండలం ముడుపుల వేముల పంచాయతీ, విద్యానగర్ ఎస్సీ కాలనీకి చెందిన రిటైర్డ్ ఏపిపి పల్లె పాగు శ్రీనాథ్ కుమారుడు పల్లె పాగు ప్రశాంత్ జూనియర్ సివిల్ జడ్జిగా నియామకం అయిన సందర్భంగా పలువురు భారతీయ అంబేద్కర్ సేన, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తిరుపతిలో ప్రశాంత్‌ను ఆయన నివాసంలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పాలకుంట చౌడప్ప, యువరాజ్, సుబ్బు (కుట్టి) గణేష్, జగదీష్ బీసీ నాయకులు చెంగల శివ శంకర్, యోగి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల పార్టీ తెలుగుదేశం : దొమ్మలపాటి

జయహో బీసీ కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నిమ్మలపల్లి లో ఏర్పాటు చేసిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభివృద్ధికై పాటుపడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూడా బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం అని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో కులమత భేదాలు లేకుండా అందించారన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి తానంటే తాను అని సోషల్ మీడియా ద్వారా కొన్ని యూట్యూబ్ ఛానల్ ద్వారా బోగస్ ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. నిజంగా పార్టీ ఎవరికైనా బీఫామ్ ఇవ్వాలంటే అది పార్టీ కోసమే కష్టపడిన వ్యక్తికి దక్కుతుందని, ఆ వరుసలో తానే ముందున్నానని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకునే నాయకుల కన్నా, కష్ట సుఖాలలో ఎల్లప్పుడు ప్రజల వెంట పార్టీ కోసం పని చేసే నాయకుడికి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ.. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని బ్యాక్ బోన్ క్లాసెస్ అని అన్నారు. ఇప్పుడున్న జగన్ ప్రభుత్వంలో ఎవరికి కులవృత్తి కార్యక్రమాల్లో సంక్షేమ ఫలాలు అభివృద్ధి చేయలేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ కూడా నిర్వహించలేదని ఆర్జే వెంకటేష్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మునిరత్నం, మాజీ జడ్పిటిసి సభ్యులు రెడ్డప్ప రెడ్డి, రాజంపేట బీసీ సెల్ జిల్లా అధికారి ప్రతినిధి కే లక్ష్మన్న, పార్టీ మండల అధ్యక్షులు కోట రమణ, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రామిశెట్టి నీలకంఠ నాగరాజు మేడం సిద్దప్ప వలగట్ల రెడ్డప్ప,విజయమ్మ, జగన్మోహన్ రెడ్డి రామచంద్ర, జయరాం, మల్లప్ప,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మిట్స్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ లో మొదటి సంవత్సరం విద్యార్థులు భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన ఉత్పత్తి మరియు వినియోగ విధానాలు" అనే అంశంపై ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ గత 30 ఏళ్లలో ఆర్థికాభివృద్ధి లక్షలాది మందిని పేదరికం నుండి బయటపడేయడంతో పాటు మధ్య-ఆదాయ స్థితికి చేరుకునే దేశాల సంఖ్యను విస్తరించింది. ఇందులో విద్యార్థులు ఎంతో చాకచక్యంగా వీటి పై అవగహన పెంచుకొని, ప్రదర్శన చేయడం ఎంతో బాగుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గీత దేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్ స్వప్నం సమానత్వం

జయంతిలో కొనియాడిన వీసీకే, బాస్ నేతలు

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రజాయుద్ధ నౌక గద్దరన్న స్వప్నం సమానత్వం అని, అయన జయంతి కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ లు కీర్తించారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు గద్దర్ జయంతిని వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా నిర్వహించాయి. ఈసందర్భంగా వీసీకే, బాస్ ప్రతినిధులు మరియు గద్దరన్న అభిమానులు అయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప మాట్లాడుతూ అసమానతలపై యుద్ధానికి సాయుధ దళమై, సాంస్కృతిక గళమై సమరశంఖం పూరించిన గొప్ప విప్లవ యోధుడు గద్దర్ అని కొనియాడారు. అనంతరం పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజల పాటకు కొత్త ఒరవడిని అందించి, దానికి శ్రమ సౌందర్యాన్ని అద్ది, విముక్తి పోరాటానికి వీరులను అందించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని చెప్పారు. ఈకార్యక్ర మంలో డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు మునివెంకటప్ప, ఉత్తన్న, అంజప్ప, మాజీ నక్సలైట్ నాయకులు పాదం శివన్న, ఆటో శ్రీరాములు, ఈశ్వర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, వివేకానంద ఆశయం ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, భాను లతోపాటు వీసీకే మరియు బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, బురుజు రెడ్డిప్రసాద్, పెద్దపాలెం రవిశంకర్, తలారి కృష్ణ, వై. చిన్నా, రాయల్ సూరి, గిన్నెల మనోహర్ రెడ్డి, వై. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్వేర్ నిర్వాహకులు మురళి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుర్రంకొండ: వైట్ లీఫ్ సాఫ్ట్వేర్ నిర్వాహకులు మురళీమోహన్ జన్మదిన వేడుకలు బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లిలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో జన్మించి అంచలంచెలుగా రాణిస్తూ నేటి పోటీ ప్రపంచంలో బెంగుళూరులో సాఫ్ట్వేర్ కంపెనీని స్థాపించి వందల మందికి ఉపాధి అందిస్తున్న లక్క మురళీమోహన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం. చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి : కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరి వేసుకుని బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన బుధవారం మదనపల్లిలో చోటుచేసుకుంది. మహిళ ఆత్మహత్యకు గల కారణాలను మదనపల్లి తాలూకా సి ఐ ఎన్ శేఖర్ ఎస్ఐ రవికుమార్ మీడియాకు వెల్లడించారు. మదనపల్లి పట్టణం, బెంగుళూరు రోడ్డులోని టీచర్స్ కాపురం ఉంటున్న చంద్రశేఖర్ రెండో భార్య విద్యారాణి (45) భర్తను మిద్ది పైన తన కుమారునికి సపరేటుగా గదిని కట్టించాలని కోరింది. వారి చదువులు పూర్తికాగానే కట్టిస్తానని భార్యకు సమాధానం చెప్పడంతో క్షణికావేశానికి లోనైన ఆమె ఇంట్లోని మొల్డింగ్ కమ్మికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకుల గమనించి బాధితురాలు నీ వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు విద్యా రాణి మార్గమధ్యంలోనే చనిపోయిందని తెలిపారు.. ఘటన సమాచారం అందుకున్న తాలూకా సిఐ శేఖర్ ఎస్ఐ రవికుమార్ ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

అంతర్ రాష్ట్ర అక్రమ మద్యం రాకెట్ గుట్టు రట్టు

గోవా నుండి అక్రమంగా తరలిస్తున్న రూ. 12.52 లక్షల విలువైన 1252 ఎన్.డి.పి.ఎల్ మద్యం బాటిళ్లు, ఐచర్ వాహనం స్వాధీనం అయిదుగురు అరెస్టు: జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

విశాలాంధ్ర -కడప : ప్రొద్దుటూరు పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది జాయింట్ ఆపరేషన్ ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలోని జమ్మలమడుగు - మైదుకూరు రహదారిపై వాహన తనిఖీల్లో పట్టుబడ్డ అక్రమ మద్యం... కూరగాయల మాటున తరలిస్తున్న నిందితులు. పట్టుబడ్డ మద్యం బాటిళ్లలో 240 మ్యాన్షన్ హౌస్ బ్రాందీ 750 ఎం.ఎల్ బాటిళ్లు, 672 రాయల్ స్టాగ్ విస్కీ 750 ఎం.ఎల్, 168 బ్లెండర్స్ ప్రైడ్ విస్కీ 750 ఎం.ఎల్, 172 రాయల్ ఛాలెంజ్ 750 ఎం.ఎల్ విస్కీ బాటిళ్లు ఉన్నాయి. అరెస్టయిన వారిలో నంద్యాల జిల్లా డోన్ కు చెందిన ఈడిగ శ్రీధర్ (27), రేకుల కుంట వనీత్ కుమార్ రెడ్డి(28) బారికే శ్రీరాములు (28), ఈడిగ రవి (21), ప్రొద్దుటూరు కు చెందిన వేంపల్లి రవి కుమార్ రెడ్డి (35), భారీగా అక్రమ మద్యం తరలిస్తున్న ఐచర్ మినీ లారీ తో పాటు రూ. 12.52 లక్షల విలువైన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ప్రొద్దుటూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి.ఇబ్రహీం, ప్రొద్దుటూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్, ఎస్.ఐ కిషోర్, రాజుపాలెం హెడ్ కానిస్టేబుల్ కె.నాగాంజ నేయులు, ప్రొద్దుటూరు వన్ టౌన్ కానిస్టేబుల్ డి.బాబా ఫక్రుద్దీన్, ప్రొద్దుటూరు టూ టౌన్ సిబ్బంది టి.గంగాధర్, జి.శివన్నారాయణ లను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందచేశారు.

జిల్లా వ్యాప్తంగా 13 చెక్ పోస్టులు ఏర్పాటు: జిల్లా వ్యాప్తంగా సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను సీజ్ చేస్తున్నట్లు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాత్రి పూట గస్తీ ముమ్మరం చేయడం జరిగిందన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు.

శివరామకృష్ణానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్న రితీష్‌రెడ్డి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ రెడ్డి బుధవారం స్వామి శ్రీ శివరామకృష్ణానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి శ్రీ శివరామకృష్ణానంద సరస్వతి గారి ఆశీస్సు లు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికలలో టీడీపీ విజయఢంకా మోగిస్తుందని రాష్ట్ర ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారన్నారు.

గర్భిణీకి రక్తదానం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం రాయుడు కాలనీకి చెందిన సునీత అనే గర్భిణీ మహిళకు రక్తదానం చేసినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్, జనవికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. గర్భిణీ మహిళకు రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో స్పందించిన బంధువులు మైనుద్దీన్‌ను సంప్రదించగా ఆయన వెంటనే జానీ అనే యువకుడిచే బీ నెగటివ్ రక్తదానం చేయించారు. దీంతో గర్భిణీ బంధువులు మైనుద్దీన్‌ను అభినం దించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నవాజ్, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని ఎస్ వి నగర్ లో 25 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. అదేవిధంగా జరుగుతున్న పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, మైనార్టీ నాయకులు ముజీబ్ ,గణేష్ ,మహమ్మద్ ఆజాద్, రంగమ్మ, వాలంటీర్లు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

సీఎం ఆదేశిస్తే ఎమ్మెల్యే పోటీకి సిద్ధం: అల్లే ప్రభావతి

విశాలాంధ్ర -మైలవరం : ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశిస్తే జమ్మల మడుగు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా వున్నానని జమ్మలమడుగు వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు అల్లేప్రభావతి తెలిపా రు. బుధవారం ఉదయం మండలంలోని దొమ్మ రనంద్యాల గ్రామంలో వున్నా అల్లే కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అల్లే ప్రభావతి మాట్లాడుతు వ్యక్తి గత కారణాల వల్ల రాజకీయాలకు దూరంగా ఉండాల్సివచ్చిందని కానీ అనుచరులు, వైసీపీ నాయకులు, కార్య కర్తలు మరియు అభిమానుల కోరిక మేరకు మళ్ళీ ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నానని అన్నారు. రాష్ట్రములో పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సీఎం జగన్ శక్తి వంతెన లేకుండా కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయలు ఏర్పాటు చేసి పేదల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కె చెందుతుందని పేర్కొన్నారు. జమ్మల మడుగు ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలిచే దమ్ము, ధైర్యం ఉన్నాయని నేను కూడా పులివెందుల బిడ్డనేనని ప్రత్యర్థు లకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జమ్మల మడుగు లో మళ్ళీ వైసీపీ జెండా ఎగరవేయడానికి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా వున్నారని సీఎం జగన్ ఆదేశిస్తే తన ప్రణాళిక తనకు ఉందని ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్, షర్మిల తనకు రెండు కళ్ళు అని కానీ షర్మిల కాంగ్రెస్ లో చేరి పెద్ద తప్పు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వై యస్ కుటుంబానికి తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ లో ఎలా వెళ్లారని పిసిసి అధ్యక్షురాలిని ప్రశ్నించారు. రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం కూడా గెలువలేరని చెప్పారు. కుటుంబంలో సమస్యలు వస్తుంటా యని సర్దుకు పోవాల్సిన అవసరం ఉంటుందని హితవు పలికారు. రాజకీయలలో ఉన్నంత కాలం వైసీపీ లోనే ఉంటానని అన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి ఫైర్ ఆఫీసులో ఫైర్ ఆఫీసర్ పని చేస్తున్న బాల హుస్సేనయ్య పదవి విరమణ సందర్బంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఏ ప్రాంతాల్లో పనిచేసిన ఆ ప్రాంతాలలోని గుర్తింపు పొగడ్తలు ప్రజలు మన్ననలు అవే మనకు కిరీటాలని ఆయన అన్నారు. అగ్నిమాపకములో పనిచేయడం చాలా గొప్ప విషయమని రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎప్పుడు అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేసి కొన్ని ప్రాణాలను కాపాడేది అజ్ఞాపక సిబ్బంది అని కొనియాడారు. అంతేకాకుండా కొన్ని సమయాలలో వంట గదిలో గ్యాస్ పేలితే ఆ కుటుంబ సభ్యులను ప్రాణాలతో సురక్షితంగా కాపాడే బాధ్యత అగ్నిమాపక సిబ్బందికి ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం భార్యాభర్తలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి కలకడ, కడప, రాజంపేట, పోరుమామిళ్ల, రైల్వే కోడూరు ఫైర్ ఆఫీసర్లు హాజరయ్యారు. వెంకటరామిరెడ్డి, సుభహాన్, నాగేశ్వరరావు, సునీల్ సాయి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రామాలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

టీటీడీ డీఈ నాగరాజు



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని రామాలయ అభివృద్ధి పనులను కల్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్, మిగతా పనులను వేగవంతం చేయాలని టీటీడీ డీఈ నాగరాజు అన్నారు. బుధవారం ఒంటిమిట్ట మండలంలోని కల్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులు కోటి 80లక్షల రూపాయలతో జరుగుతున్నాయని దీని నాణ్యతను పరిశీలించేందుకు వచ్చానన్నారు. నాణ్యత పరిమాణాలు గుత్తేదారులు పాటించాలని మేము ఇచ్చిన నివేదిక ప్రకారం గుత్తేదారులు పనులు చేయాలని ఆయన సూచించారు. ఎక్కడ నాణ్యతలో రాజీ ఉండదని పనులు నాణ్యతగా ఉండాలని ఆయన వారికి సూచించారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే విజిలెన్స్, పై అధికారుల పరిశీలన ఉంటుందని ఆయన గుత్తేదారులకు హెచ్చరించారు. ముందుగా పనులను తనిఖీ చేసేందుకు కంకర మెసెర్‌మెంట్ తనిఖీ చేశామన్నారు. రామతీర్థం వద్ద జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ బ్రహ్మోత్సవాలలోగా రామతీర్థం పనులు పూర్తి చేయాలని గుత్తేదారులు కృష్ణారెడ్డికి సూచించారు. ఓవర్‌హెడ్ ట్యాంకు పనులను కూడా పరిశీలించి బ్రహ్మోత్సవాలలోపు పనులు పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక వద్ద ఉన్న పై ఓవర్ పనులు గుత్తేదారులు దున్నూతల రఘురామిరెడ్డికి, మదన్‌రెడ్డికి ఈ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని వారు సూచించారు. నాణ్యత లోపిస్తే ఇబ్బందులకు గురవుతారని రాజీ ఉండదని దీనిపై విజిలెన్స్‌తో పాటు ఉన్నతాధికారుల పరిశీలన ఉంటుందని గుత్తేదారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు దున్నూతల రఘురామిరెడ్డి, మదన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర -కడప రూరల్ : మైలవరం మండలంలోని చిన్నవేంతుర్ల గ్రామంలో ప్రభుత్వంనకు చెందిన భూమి సర్వే నెంబర్ 709 లోని 50 ఎకరాలు అదే గ్రామానికి చెందిన కోట వెంకట శివరామిరెడ్డి ఆక్రమించారని చిన్నవేంతుర్ల గ్రామానికి చెందిన నరసింహ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయరాజుకు పిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమితో పాటు వీరబాద్రాస్వామీ మాన్యము సర్వే నెంబర్ 730 లో 8.62 ఎకరాలు కూడా ఆక్రమించారాని దాని విలువ దాదాపు మూడు కోట్ల రూపాయలు ఉంటుందని తన పిర్యాదులో పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం భూమినీ ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోని భూమిలేని పేదలకు పంచాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.చిన్నవేంతుర్ల గ్రామ ప్రజలు పిర్యాదు చేసిన కూడా చర్యలు తీసుకోని రెవిన్యూ అధికారూలు మరియు దేవాదాయ శాఖ అధికారులపై కూడా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.
విచారణ తర్వాత చర్యలు- మైలవరం తహసీల్దార్ తిరుపతయ్య: చిన్నవేంతుర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి దాదాపు 50 ఎకరాలు ఆక్రమించినట్టు తమ దృష్టికి వచ్చిందని విలేజ్ రెవిన్యూ అధికారి ఓబులేసు ను విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని రెండు రోజుల్లో నివేదిక వచ్చిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదించి పై నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని విశాలాంధ్ర ప్రతినిధికి తెలిపారు.

కడప పార్లమెంట్ అభ్యర్థిత్వానికి శ్రీరాములు దరఖాస్తు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు గుండ్ల కుంట శ్రీరాములు కడప పార్లమెంట్ స్థానానికి వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం అధికారికంగా దరఖాస్తు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బుధవారం దరఖాస్తు సమర్పించారు. పోటీ చేసే అభ్యర్థిపై తుది నిర్ణయం స్క్రీనింగ్ కమిటీ నిర్ణయిస్తుంది. అనుభవజ్ఞులైన మరియు పరిజ్ఞానం ఉన్న వ్యక్తులతో కూడిన స్క్రీనింగ్ కమిటీ రాబోయే ఎన్నికల కోసం కడప పార్లమెంటు స్థానంలో పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించడానికి అత్యంత అనుకూలమైన అభ్యర్థిని ఎంపిక చేయడానికి దరఖాస్తులను క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.సి. మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి, ఎ.పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఎస్.అబ్దుల్ సత్తార్, ఎ.పి.సి.సి ప్రతినిధి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.డి.విజయజ్యోతి, సుబ్బారెడ్డి మరియు ఇతర ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుండి ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

చౌటపల్లెలో రూ.20లక్షలతో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని చౌటపల్లె గ్రామ పంచాయతీ జమ్మలమడుగు రోడ్డు నుండి చౌటపల్లెకు వెల్లే మెయిన్ రోడ్డు 20లక్షలతో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చౌటపల్లెకు వెల్లేందుకు ప్రధాన రోడ్డుకు 20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధిలోని హనుమాన్‌నగర్ కోతి సమాధి వద్ద రూ.10లక్షలతో సీసీ రోడ్డు, కాలువలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చౌటపల్లె సర్పంచ్ రామచంద్రారెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, సౌరి సుభాష్‌రెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, మునివర, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల ప్రజల కల సాకారం చేయడమే ధ్యేయం

రూ.3.50 కోట్ల వ్యయంతో బస్టాండు నిర్మాణ పనులు

యర్రపురెడ్డి అజయ్ రెడ్డి కుటుంబం దాతృత్వంతో అభివృద్ధి పథంలో సుండుపల్లె

విశాలాంధ్ర -సుండుపల్లి: సుండుపల్లి మండల ప్రజల కల సాకారం చేయడమే మా ధ్యేయమని రాజంపేట నియోజకవర్గం నాయకులుయర్రపురెడ్డి అజయ్ రెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 100 ఏళ్ల పాటు గుర్తిండి పోయాలా ఆత్యాధునిక సాంకేతికతతో బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. 3.50 కోట్ల వ్యయంతో బస్టాండు నిర్మాణ పనులు జరుగుతున్నాయని 40 రోజుల్లో బస్టాండ్ నిర్మాణం పూర్తి అవుతుందని అన్నారు. రూ 3.50 కోట్ల సొంత నిధులతో పనులు బస్టాండు నిర్మాణం కోసం సుమారు 70 లక్షల రూపాయలు విలువచేసే ఒక ఎకరా 60 సెంట్లు స్థలాన్ని కొని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించనున్నారు. అలాగే రాయచోటి ప్రధాన రహదారి నుండి 100 అడుగుల వెడల్పు రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. 250 అడుగుల పొడవు రోడ్డు కోసం సుమారు రూ.2 కోట్ల30 లక్షల రూపాయలు వేచించారు. బస్టాండ్కు రోడ్డు కోసం ఇతరుల వద్ద నుండి పట్టా భూమిని కొని రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఎంపీ నిధులు బస్టాండ్ నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు కోసం టెండర్లను పిలిచినట్లు సమాచారం. మిగిలిన బస్టాండ్ నిర్మాణానికి అయ్యే మొత్తం 50 లక్షల ఖర్చును వారి కుటుంబమే బరిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల వసతులతో మండలంలో బస్టాండ్ నిర్మాణం ప్రారంభమవుతుందని వారు చెబుతున్నారు. కోట్ల రూపాయలు విలువచేసే స్థలాలను కొని మండల ప్రజల శ్రేయస్సు కోసం దానం చేయడం అభినందనీయమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు అనివార్యం

పనివంతునికి ఘనసన్మానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక కమీషనర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న పగడాల జగన్నాథ్‌కు బుధవారం ఘనసన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రత్యేక కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విధి నిర్వహణలో పట్టణ ప్రజల మన్ననలు పొందడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. జగన్నాథ్ ఎక్కడ పనిచేసినా అక్కడి ఉద్యోగులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అందరి ఆదరాభిమానాలు చూరగొనడం ఆయనకే సాధ్యమైందని చెప్పవచ్చు. సమస్యలపై సెల్‌ఫోన్ ద్వారా ఫిర్యాదులు అందుకున్న పిదప వెనువెంటనే సిబ్బందిని పంపి పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. సభలో పురపాలిక అధికారులు బదిలీపై వెళుతున్న జగన్నాథ్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అయితే తాము పనిచేసిన చోట బలమైన ముద్ర వేసుకున్న వారు బదిలీపై వెళుతున్న సమయంలో కాస్త బాధ కలుగుతుందని గుర్తుకు తెచ్చారు. బదిలీపై వెళుతున్న వారు తమకు నిర్దేశించిన ప్రాంతాల్లో విధులను ఇక్కడి వలె సమర్థవంతంగా నిర్వహించి ఆయా ప్రాంతాల ప్రజల మన్ననలు పొందాలని చెప్పుకొచ్చారు. జగన్నాథ్‌ను పలువురు పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు సిబ్బంది పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత జగన్నాథ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బంది పట్ల బాధ కలిగేలా ప్రవర్తించినట్లయితే మన్నించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో 5, 6 వార్డుల కౌన్సిలర్లు తుంగా వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, నూతన కమీషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డి, మేనేజర్ పుల్లయ్య, ఏఈ సురేష్, అకౌంటెంట్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ దాశరథి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించండి జీవితాంతం రుణపడి ఉంటా: రమేష్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: నన్ను ఒకసారి మీరందరూ ఆశీర్వదించండి మీకందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రజలను అభ్యర్థిం చారు. బుధవారం ఆయన మండలంలోని నూలువీడు పంచాయతీలో 'రా కదిలి రా,భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసిపి ప్రభుత్వం అరాచకత్వం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమన్నారు.ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురయ్యారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ టిడిపి నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రజలం దరికి ఈ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని తెలిపారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగు తుందని కొనియాడారు. ఈ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. అనంతరం ఆవుల రెడ్డి గారి పల్లె, ఆవుల వాండ్ల పల్లి ,ఇందిరమ్మ కాలనీ, నక్కలవాండ్లపల్లి, జల్లావాండ్లపల్లి, అలుగుంటి వారిపల్లిలో ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలని ప్రజలను వ్యక్తిగతంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, పులికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి ,మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు, భద్రపనాయుడు ,మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకట శివారెడ్డి, టిడిపి నాయకులు మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, నాగేశ్వరావు, ప్రభాకర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, యోగాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త కమీషనర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక నూతన కమీషనర్‌గా వై. రామకృష్ణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రకాశం జిల్లా గిద్దలూరు నుండి ఇక్కడికి బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా కమీషనర్ రామకృష్ణయ్య స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాలు అందజేశారు. అనంతరం చైర్మన్ ఛాంబరులో మున్సిపల్ అధికా రులతో కమీషనర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బుధవారం విశాలాంధ్ర దినపత్రికలో పురపాలికలో సమయ పాలన కరువు అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై చర్చించినట్లు సమాచారం. యంత్రాంగం జాగురూకతతో తమ విధులు నిర్వహించాలని చైర్మన్ ఆదేశించినట్లు తెలుస్తోంది. నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు పని చేసేలా చర్యలు తీసుకోవాలని కమీషన ర్‌కు చైర్మన్ సూచించినట్లు సమాచా రం. కాగా ఈ భేటీలో ఆర్ఓ గంగిరెడ్డి, అకౌంటెంట్ రమేష్, ఏఈ సురేష్‌బాబుతో పాటు వైసీపీ నాయకులు ఓ.రామలింగారెడ్డి, రామచంద్రారెడ్డి ఉన్నారు.

సివిల్ సప్లై డైరెక్టరుగా గంగాధర్‌రెడ్డి కొనసాగింపు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు హాలు గంగాధర్‌రెడ్డి సివిల్ సప్లై డైరెక్టరుగా కొనసాగేందుకు ప్రభు త్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. ఆ మేరకు బుధవారం విజ యవాడలోని సివిల్ సప్లైస్ కార్యాల యంలో ఎండి వీరపాండ్యన్ చేతుల మీదుగా నియామక పత్రాలను గంగా ధర్‌రెడ్డి అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ తమకు వైసీపీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను త్రికరణశుద్ధితో నిర్వర్తిస్తానన్నారు. రెండోసారి సివిల్ సప్లై డైరెక్టరుగా నియమించిన వైఎస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానన్నారు.

కుష్టువ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణం బాకరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం కుష్టు వ్యాధి నివారణపై ర్యాలీ నిర్వహించారు. కుష్టునివారణ మాసోత్సవాలనను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. కుష్టు లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వైద్యులు వివరిం చారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సి పల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ శాంతి కుమార్, డిపిఎమ్‌ఓ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.